మొదలైన క్రిస్మస్ సందడి


అర్‌సీఎం చర్చిలో ఏర్పాటు చేసిన స్టార్

- ముస్తాబవుతున్న చర్చీలు
- విద్యుత్ దీపాలతో అలంకరణ
- యువత క్యాండిల్‌లైట్ సర్వీసులు
- భక్తుల ప్రత్యేక ప్రార్థనలు

ఆదోని సెంట్రల్: ఆదోని పట్టణంతో పాటు గ్రామాల్లో క్రిస్మస్ సంబరాలు మొదలయ్యాయి. పండుగ సమీపిస్తుండటంతో చర్చీలను ఆయా సంఘాల పెద్దలు ముస్తాబు చేస్తున్నారు. పలుచోట్ల క్యాండిల్ లైట్ సర్వీసులను నిర్వహిస్తున్నారు. అలాగే ప్రత్యేక ప్రార్థనలు జరుపుతున్నారు.

చర్చీల అలంకరణ

పట్టణంలోని సీఎస్ఐ హోలీ ట్రినిటీ, అర్‌సీఎం, విక్టోరియా పేటలోని సీఎస్ఐ చర్చీలను క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు చేస్తున్నారు. చర్చీలను విద్యుత్ దీపాలతో, లోపలి భాగంగా రంగురంగుల పేపర్లతో అలంకరిస్తున్నారు. సీఎస్ఐ హోలీ ట్రినిటీ చర్చిలో క్రీస్తు జననానికి సంబంధించిన నమూనా సెట్టింగ్ వేశారు. ఇది చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. అలాగే క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేసి చర్చిలో రంగురంగుల పేపర్లతో అలంకరిస్తున్నారు. చర్చి అవరణలో లైటింగ్‌తో పెద్ద స్టార్ గుర్తును ఏర్పాటు చేశారు.


ఆదోని సీఎస్ఐ హోలీ ట్రినిటీ చర్చిలో ఏర్పాటు చేసిన క్రీస్తు జననం సెట్టింగ్


విద్యుత్ దీపాల అలంకరణలో ఆర్సీఎం చర్చి

ప్రత్యేక ప్రార్థనలు

అయా చర్చీలకు సంబంధించిన పాస్టర్లు క్యాండిల్ లైట్ సర్వీసులను నిర్వహిస్తూ భక్తుల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రార్థనలను ఏర్పాటు చేసి దైవా సందేశాన్ని అందిస్తున్నారు. కొంత మంది ప్రత్యేకమైన సమావేశాలను ఏర్పాటు చేసి సపోస్ క్రిస్మస్, సెమి క్రిస్మస్ సంబరాలను జరుపుకుంటున్నారు.


సీఎస్ఐ చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ఎమ్మిగనూరుటౌన్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని టీచర్స్ కాలనీలో మంగళవారం రిటైర్డ్ ఎంఆర్ఓ కె.ప్రసాద్, సుశీలమ్మ, సామెల్‌ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. తమవంతుగా పేదలకు సహాయపడుతున్నామని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు కె.సరోజమ్మ, సునీల్ తెలిపారు. కార్యక్రమంలో కె.ఆదెన్న, భోజరాజు, ఉపాధ్యాయిని మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు కొత్త దుస్తులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

క్లుప్తంగా

రోడ్డును ఆక్రమించొద్దు


చెరుకురసం స్టాల్‌ను తొలగిస్తున్న ట్రాఫిక్ సీఐ

ఆదోని అర్బన్: రోడ్డును ఆక్రమించుకొని వ్యాపార లావాదేవీలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ గంట సుబ్బారావు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ రోడ్డులో ఉన్న ఇరువైపులా రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వారికి కౌన్సెలింగ్, ఇచ్చి షాపులను తొలగించారు. ఆదేవిధంగా తోపుడు బండ్ల వ్యాపారులకు ట్రాఫిక్ అంతరాయం కలిగించవద్దని సూచించారు. సీఐ మాట్లాడుతూ రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారం చేసి, ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం


పెన్షనర్లకు సన్మానం చేస్తున్న సంఘం నాయకులు

ఎమ్మిగనూరురూరల్: స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో మంగళవారం జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని సంఘం అధ్యక్షుడు ఏపీ వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏడుగురు పెన్షనర్లను శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏపీ.వీరన్న, కార్యదర్శి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు అబ్దుల్‌కరీం, కోశాధికారి పోలకంతయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని పెసలదిన్నె గ్రామ సర్పంచ్ కురవ లక్ష్మీదేవమ్మ భర్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు కురవ వెంకప్ప(53) సోమవారం కర్నూలులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కొన్ని రోజుల క్రితం అస్వస్థకు గురికావడంతో కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కోలుకోలేక మృతి చెందాడు. మంగళవారం కురవ వెంకప్ప మృతదేహానికి ఎంపీపీ గొల్ల కేశన్న, ఇతర నాయకులు వెళ్లి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆదోని వాసికి జ్యోతిష శిరోమణి అవార్డు


అర్చకుడిని సన్మానిస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

ఆదోని అర్బన్: స్థానిక శ్రీ గంగాభవాని దేవాలయంలో అర్చకుడు మధుసూదన్‌రావుకు జ్యోతిష శిరోమణి అవార్డును ఈనెల 14వ తేదీన తిరుపతిలో ఎస్ఎస్ఐ లైవ్ జోతిష్య సంస్థ వారు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం శ్రీ గంగాభవాని దేవాలయంలో గంగపుత్ర సంఘం సభ్యులు తెలుగు ఈరన్న, ఆటో వెంకటేష్, మేఘనాథ్, బేల్దారు శ్రీనివాసులు, బేల్దారి నగేష్, టీచర్ రంగన్న, సోమేశ్, దుల్లయ్య, కృష్ణమూర్తి, ఎన్జీవోస్ కాలనీ గోపీ తదితరులు మధుసూదన్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.

బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్ట్

ఆదోని రూరల్: మండల పరిధిలోని చిన్న పెండేకల్ గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఈడిగ అలిగేరి శ్రీనివాసులును అరెస్ట్ చేసినట్లు తాలూకా ఎస్ఐ రామాంజినేయులు మంగళవారం తెలిపారు. మద్యాన్ని అక్రమంగా అమ్ముతుండడంతో పట్టుకొని ఆయన వద్ద నుంచి 180 ఎల్ పరిణామం గల 10 బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


రైతులను సన్మానిస్తున్న బ్యాంకు అధికారులు

గోనెగండ్ల: భారతీయ స్టేట్ బ్యాంక్‌లో వివిధ రకాల పంట రుణాలు తీసుకున్న రైతులు వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని ఆర్‌బీఓ(రిజనల్ బిజినెస్ ఆఫీసర్) సీఎం క్రెడిట్ అమర్నాథ శ్రీనివాస అన్నారు. అన్నదాత మహోత్సము-రైతు సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రం గోనెగండ్లలో ఎస్‌బీఐలో బ్యాంకు చీఫ్ మేనేజర్ నరేష్ బాబు ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 23వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం బ్యాంకు అందించే రుణాల గురించి వివరించారు. అనంతరం రైతులను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ సిబ్బంది జాకోబ్, మధుమనోహర్, కౌసల్య, రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకుంటే తప్పా స్పందించరా?

పెద్దకడబూరు : మిరుప రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే తప్పా ప్రభుత్వ పెద్దలు స్పందించరా అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, కౌలురైతుల జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, మబ్బు అంజనేయ, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ ప్రశ్నించారు. ఏఐకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం పంట పొలాల్లో ఆరబోసుకున్న మిరుప పంటను పరిశీలించారు. అనంతరం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కర్నూలు జిల్లాలోనే మిరుప పంట ప్రాధాన పంటగా నమోదయ్యిందన్నారు. భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టుకున్న మిరుప రైతులు ధరలు లేకపోవడంతో నిలదొక్కుకునే పరిస్థితిల్లో లేరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి మిరుప రైతులను ఆదుకోకపోతే వారికి ఆత్మహత్యలే మిగులుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోసిగి, కౌతాళం సీపీఐ మండల కార్యదర్శిలు గోపాల్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



పొలాల్లో ఆరబోసిన మిర్చిని పరిశీలిస్తున్న దృశ్యం

ఈ నెల 23న రైతు సదస్సు

ఈ నెల 23వ తేదీన మండలంలో రైతు సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్ తెలిపారు. అత్యధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ ఆదాతో ఎన్నో ప్రయోజనాలు


ర్యాలీలో పాల్గొన్న విద్యుత్ శాఖ డీఈఈ, ఏడీఈఈ, ఏఈఈ, సిబ్బంది

ఎమ్మిగనూరుటౌన్: విద్యుత్ ఆదా చేయడం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని స్థానిక విద్యుత్ శాఖ డీఈఈ విజయరాజు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యుత్ ఆదాపై పట్టణంలోని విద్యుత్ ఉపకేంద్రం నుంచి మార్కెట్ యార్డ్, శ్రీనివాస సర్కిల్, వైఎస్సార్ సర్కిల్ మీదుగా సోమప్ప సర్కిల్ వరకు విద్యుత్ సిబ్బంది పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఇళ్లలో అనవసరంగా విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. లైట్ల వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ పరికరంతో వాడే ప్రతి దానిని అవసరం అయిపోయిన తరువాత ఆఫ్ చేస్తే నెలసరి వచ్చే బిల్లులో కూడా తగ్గింపు ఉంటుందని చెప్పారు. ఏడీఈ నాగేంద్ర ప్రసాద్, మంత్రాలయం డీఈ శాంతి స్వరూప్, ఏఈలు ప్రసన్న ఆంజినేయులు, స్వారుప్, గురుమూర్తి, నాగేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ విగ్రహ ప్రతిష్ట

కోసిగి: మండలల కేంద్రం కోసిగిలోని శాంతినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో మారెమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా చేపట్టారు. మంగళవారం ఉదయం కాలనీ వాసులు కలశాలు, మేళతాళాలు, డప్పువాయిద్యాల మధ్య, వేదమంత్రోచ్ఛరణలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన చేపట్టారు. అమ్మవారిని అభిషేకాలు, నూతన వస్త్రాలు, వెండికవచ, ఆకుపూజ, కుంకుమార్చన, మహా మంగళ హారతులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తరఫున వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారిని ఫలపుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైఎస్సార్ సీపీ మండల నాయకులు నాడుగేని నాగరాజు, బుళ్లి నరసింహులు, బండ్ల గోవిందు, తాయన్న తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారి సన్నిధిలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్‌రెడ్డి

డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నిక

కౌతాళం: స్థానిక ఎంపీటీడీఓ కార్యాలయంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లెల్సీ డీఈ షఫీవుల్లా అధ్యక్షతన జరిగింది. ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ -2 అధ్యక్షుడిగా టిప్పు సుల్తాన్, గంగాభవానిని ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బరాజు, మాజీ ఎంపీపీ చందఖాన్, నాయకులు పాల్గొన్నారు.

కోసిగి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డీపీఓ జి. భాస్కర్ ఆధ్వర్యంలో డిస్ట్రిబ్యూటర్ కమిటీ-3 అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక జరిగింది. జంపాపురం గ్రామానికి చెందిన అనంత రెడ్డి అధ్యక్షుడిగా, ఎ. వెంకటరాముడు ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎమ్మిగనూరురూరల్: ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి ఎన్నికల అధికారిగా డిస్ట్రిబ్యూటరీ నంబర్ 5లో చైర్మన్‌ను నదికైరవాడి ఖాసీం, వైస్ చైర్మన్‌గా నరసింహులను, 26, 27,28, 29, 30 నంబర్ల డబ్ల్యూయూఏ చైర్మన్, వైస్ చైర్మన్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఎల్ఎల్‌సీ కార్యాలయంలో పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ ఎన్నికల అధికారిగా డిస్ట్రిబ్యూటరీ నంబర్ 6కు చైర్మన్‌గా గోవర్ధన్‌రెడ్డి, వైస్‌చైర్మన్‌గా కలుగోట్ల నాగేష్‌లను 31, 32, 33, 34, 35 సాగునీటి వినియోగదారుల సంఘం చైర్మన్, వైస్ చైర్మన్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కులవివక్షను నిర్మూలించండి

ఆదోని రూరల్: కులవివక్ష నిర్మూలనకు కృషి చేయాలని కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి. తిక్కన్న పిలుపునిచ్చారు. మంగళవారం ఆదోని మండల పరిధిలోని జి.హోసళ్లి గ్రామంలో కేవీపీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఏటా దేవర జరుగుతుందని, ఉరంతా దేవాలయానికి వెళితే దళితులకు మాత్రం ప్రవేశం లేకపోవడం విచారకరమన్నారు. కేవీపీఎస్ గ్రామ అధ్యక్షుడిగా సురేష్, కార్యదర్శిగా రమేష్, సభ్యులుగా మల్లికార్జున, రాఘవేంద్ర, కృష్ణ, బసవరాజు, నరసప్ప, వీరేష్, రాము తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యార్థులు దైవభక్తి కలిగి ఉండాలి

కౌతాళం : విద్యార్థులకు క్రమ శిక్షణ, సద్భావన, గురుభక్తి, దైవభక్తి కలిగి ఉండాలని విశ్వ హిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి మోహన్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రతిభ హైస్కూల్‌లో టీటీడీ దేవస్థానం వారు ప్రచురించిన భగవద్గీత శ్లోక పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. అయన మాట్లాడుతూ విద్యార్థులు గురుభక్తి, దైవ భక్తి, మంచి నైపుణ్యం గల విద్యను అభ్యసించినప్పుడే ఉజ్వల భవిషత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ దూద్‌బాషా, హెచ్‌ఎం జ్ఞానేశ్వరి, పాఠశాల కార్యదర్శి సయ్యన్ మెయినుద్దీన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

గోనెగండ్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక తూతూ మంత్రంగా సాగింది. సభకు అధికారులు, సిబ్బంది తప్ప ప్రజలు ఎవరూ హాజరుకాలేదు. దీంతో అధికారులు తూతూ మంత్రంగా సమావేశాన్ని ముగించారు. కాగా, రూ.58,206 అవినీతి జరిగినట్లు డ్వామా పీడీ వెంకట రమణయ్య, అడిషనల్ పీడీ మాధవిలత తెలిపారు. మండలంలో 20 గ్రామ పంచాయతీలకు సంబంధించి 01.04.2023 నుంచి 31.03.2024 వరకు ఉపాధిహామీ కింద 786 పనులు, పంచాయతీ రాజ్ కింద 29 పనులు, ఫారెస్టు కింద 3 పనులు, హౌసింగ్ కింద 9 పనులు మొత్తం 827 పనులకు గాను రూ.17,13,74,940 ఖర్చు చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన పనులను సోషల్ ఆడిట్ బృందం విచారించి అక్రమాలు గుర్తించింది. మొత్తం రూ.2,75,583 రికవరీకి అధికారులు ఆదేశించారు. అలాగే 20 గ్రామ పంచాయతీలకు గాను పెనాల్టి రూ.53,500 వేశారు. కార్యక్రమంలో డీపీఓ లోకేశ్వర , ఏపీడీ అల్లీపీరా, ఎంపీడీఓ మణి మంజరి, ఏపీఓ మహబూబ్ బాషా పాల్గొన్నారు.


విచారిస్తున్న డ్వామా పీడీ పి. వెంకట రామణయ్య

రేపు పత్తి క్రయవిక్రయాలు జరగవు

ఆదోని అర్బన్: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గురువారం పత్తి క్రయవిక్రయాలు జరగవని యార్డ్ సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పత్తి వ్యాపారుల అసోసియేషన్ సమావేశం ఉన్నందు వలన వ్యాపారస్తులు పత్తి టెండర్లలో పాల్గొనడం లేదన్నారు. కావున పత్తి దిగుబడులను రైతులు గురువారం యార్డుకు తీసుకురావద్దని సూచించారు.

నేడు ర్యాలీ

ఆదోనిఅర్బన్: విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ ఈఈ హరి ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ పురుషోత్తం మంగళవారం తెలిపారు. ఈఈ కార్యాలయం నుంచి ప్రధాన రహదారుల గుండా పాత ఓవర్ బ్రిడ్జి, పాత బస్టాండ్ మీదుగా కోట్ల కూడలి నిర్మల్ టాకీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

నందవరం : గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ పుల్లయ్య, ఈఓపీఆర్డీ సందీప్ పంచాయతీ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎల్ఎస్‌డీ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం చేపట్టారు.

గోనెగండ్ల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని సచివాలయ సిబ్బంది, ఏఎస్ఎం, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ మణి మంజరి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

జాబ్‌మేళాలో 28మందికి ఉద్యోగాలు

ఎమ్మిగనూరుటౌన్: ఏపీ ప్రభుత్వ శిక్షణ, నైపుణ్యాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో 28 మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందారు. జెస్ట్ డైల్, నవభారత్ ఎరువులు, ఎస్‌బీఐ కార్డ్ ప్రతినిధులు ఉద్యోగార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 85 మంది నిరుద్యోగ యువతీయువకులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా స్కిల్‌డెవలప్‌మెంట్ అధికారి ఆనంద్‌రాజ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ప్లేస్‌మెంట్ ఎక్జిక్యూటివ్ సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో 8 మంది అరెస్ట్

ఆదోని రూరల్: మండల పరిధిలోనే కపటి గ్రామానికి చెందిన 8 మందిని హత్యాయత్నం కేసులో అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగేంద్ర మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 14వ తేదీన రాత్రి 9 గంటల సమయంలో కపటి గ్రామానికి చెందిన బోయ నాయక ఈరన్న, భార్య బోయ నాయక రాధమ్మ లపై దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడడంతో వారు తీవ్ర గాయాలకు గురయ్యారన్నారు. ఇందులో ఈర న్న పరిస్థితి విషమంగా ఉందని, కర్నూలు ప్రభు త్వ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతూ ఉన్నాడన్నారు. రాధమ్మ ఫిర్యాదు మేరకు నిందితులు బోయ ఈరమ్మ, వెంకటేశులు, గోవిందరాజులు, వెంకటస్వామి, రవి, తిరుమల, వీరేష్, గిడ్డయ్యలపై హత్యాయత్నం కేసు నమోదు చేసి మంగళవారం రాత్రి కపటి రోడ్డు క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు.

టీబీపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న డాక్టర్ మహేష్ బాబు

ఆదోని సెంట్రల్: టీబీపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డాక్టర్ షేకున్ బాను, డా.అనిల్ సాగర్, డా. మహేష్‌బాబు అన్నారు. మంగళవారం శంకర్‌నగర్, ఇందిరానగర్, హవ్వన్నపేట హెల్త్ సెంటర్లలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్నప్పుడు, దగ్గులో రక్తపు చారలు ఉన్నట్లు, ఆకలి తగ్గిపోవడం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉంటే ఉదయ కాలపు గల్లా తీసి పరీక్షకు పంపాలని సూచించారు. కార్యక్రమంలో డా. షైనాజ్ బేగం, ఎంపీహెచ్ఓ బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యలపై నిర్లక్ష్యం వద్దు


వార్డెన్‌కు సూచనలిస్తున్న డీపీఓ జి.భాస్కర్

కోసిగి: స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి జి. భాస్కర్ హాస్టల్ వార్డెన్ కోటేశ్వరరావుకు సూచించారు. మంగళవారం స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బయటి వ్యక్తులు లోపలికి రాకుండా రెండు ప్రాంతాల్లో గేట్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. హాస్టల్‌లో సెప్టిక్ ట్యాంక్‌లు నిండిపోయాయని, ఇంతవరకు ఎందుకు క్లీనింగ్ చేయించుకోలేక పోయారని వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని త్వరగా క్లీనింగ్ చేయించుకోవాలని వార్డెన్‌కు సూచించారు. డ్రైనేజీ నీటిని దూర ప్రాంతాలకు తరలించేందుకు రూ.25లక్షలతో ప్రతిపాదనలు పంపామని, వచ్చిన వెంటనే పనులు చేయిస్తామని చెప్పారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్డీ హారూన్ రషీద్, మాణిక్యరాజు, రాజేష్, పంచాయతీ ఈఓ తిరుమలేశ్వర రెడ్డి ఉన్నారు.

సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

కౌతాళం : మండల పరిధిలోని బదినేహాల్ గ్రామ సర్పంచ్ మాల నరసప్ప రెండు రోజుల క్రితం గుండెపోటుకు గురై మృతి చెందాడు. మంగళవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా ఉపాధ్యక్షుడు వై. ప్రదీప్ రెడ్డి బదినేహాల్ గ్రామానికి చేరుకుని మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. నరసప్ప ఆకస్మింగా మృతి చెందడం చాల బాధకరమన్నారు. ధైర్యంగా ఉండాలని, ఎమ్మెల్యే కుటుంబం ఎల్లవేళల అందుబాటులో ఉంటామని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే తరుపున రూ.25వేలు మృతుని కుటుంబానికి అందజేశారు. ఆయన వెంట వీరభద్ర గౌడ, ప్రసన్న గౌడ, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అత్రిగౌడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై. ప్రదీప్ రెడ్డి

భగవద్గీత పోటీల్లో ఆదోని విద్యార్థుల ప్రతిభ


విద్యార్థి స్నేహ, తల్లిదండ్రులను సన్మానిస్తున్న జిహ్వేశ్వర విద్యాలయ సిబ్బంది

ఆదోని సెంట్రల్: వైఎస్సార్ జిల్లాలో చిన్మయ మిషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీల్లో ఆదోనికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటడం అభినందనీయమని చిన్మయ మిషన్ ఆదోని కో అర్డినేటర్ స్వామి తురీయానంద, జాయింట్ కోఆర్డినేటర్ బ్రహ్మచారిణి చైతన్య అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఎల్‌కేజీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు భగవద్గీత పోటీలను నిర్వహించగా ఆదోని నుంచి జిహ్వేశ్వర పాఠశాలకు చెందిన విద్యార్థిని బి. నేహ గ్రూప్ బీ నుంచి 2వ ప్రైజ్ విన్నర్‌గా, కిడ్డీస్ పాఠశాలలో చదువుతున్న వి.యశిక రెడ్డి గ్రూపు సీ నుంచి 2వ ప్రైజ్ విన్నర్‌గా ప్రతిభను చాటారన్నారు. కార్యక్రమంలో చిన్మయమిషన్ సభ్యులు బ్రహ్మచారిణి ఉపా చైతన్య, బ్రహ్మచారి నారాయణ చైతన్య, చిన్మమిషన్ కడప సెక్రటరీ రాఘవరెడ్డి, వైస్ ప్రసిడెంట్ ప్రేమానంద రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారికి సన్మానం

ఆదోని అర్బన్: కడపలో జరిగి భగవద్గీత పోట్లో 11 శ్లోకాలు, ఐదు అధ్యాయాలు అవలీలంగా పఠించి ద్వితీయ బహుమతి అందుకున్న మల్లేకార్ స్నేహ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయురాలు శ్రీమతి కళావతిని జిహ్వేశ్వర్ పాఠశాలలో స్కూల్ యాజమాన్యం మంగళవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రెసిడెంట్ జిందే గోవిందరావు, సెక్రెటరీ సఫారీ నాగరాజు, సమాజ్ ప్రెసిడెంట్ గణేష్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి జిందే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్న నిరసన

ఆదోని టౌన్: తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సోమన్న, పీరా, అహ్మద్, కరెప్ప డిమాండ్ చేశారు. మంగళవారం పురపాలక కార్యాలయం ఎదుట మోకాళ్ల మీద కూర్చొని అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ వర్కర్స్ శివరాం, అల్తాఫ్, కృష్ణమూర్తి, వీరేష్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరుటౌన్: మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేంద్ర, నారాయణ, శివరామకృష్ణ, నరసప్ప డిమాండ్ చేశారు. తమ సమస్యల సాధనలో భాగంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక దీక్షలు 13వ రోజుకు చేరుకున్నాయి. కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుంచి పార్క్ వరకు అక్కడి నుంచి దీక్షా స్థలికి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జాకీర్, వీరేష్, శివన్న, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఇంజినీరింగ్ వర్కర్స్

పంటల బీమా చేయించుకోండి

పెద్దకడబూరు : రబీ సీజన్‌లో వరి సాగు చేసుకున్న రైతులు ఇప్పటి వరకు పంటల బీమా చేసుకోకపోతే వెంటనే చేయించుకోవాలని ఏఓ ఎం.వరప్రసాద్ సూచించారు. మండల పరిధిలోని తారాపురం, నౌలేకల్లు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, వేరుశనగ తదితర పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. వరికి రూ.630లు చెల్లిస్తే ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం వర్తిందన్నారు. ఈ నెల 31లోపు ప్రీమీయం చెల్లించి పంటల బీమాకు అర్హత పొందాలన్నారు. దీంతోపాటు రైతులు తప్పక తమ పంటలను పంట నమోదు చేసుకోవాలన్నారు.